టోలిచౌకి పోలీస్ స్టేషన్ భవనం కోసం పోలీసుల వేట

- కమ్యూనిటీ హాల్ భవనం ఇచ్చేది లేదంటున్న ఆదిత్య నగర్ కాలనీవాసులు

మెహిదీపట్నం మే 1: పోలీస్ స్టేషన్ లేకుండానే అధికారులను నియమించారంటూ గురువారం నమస్తే తెలంగాణ పత్రికలో వచ్చిన కథనానికి నగర పోలీసు అతాధికారులు గురువారం ఉరుకులు పరుగులు పెట్టారు. టోలిచౌకి సమీపంలోని ఆదిత్య నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్‌ను పోలీస్ స్టేషన్‌గా మార్చాలని పోలీసుల ప్రయత్నాలు విఫలమయ్యాయి. కాలనీవాసులు పోలీస్ స్టేషన్ కోసం కమ్యూనిటీహాల్ ఇవ్వడం కుదరదని చెప్పారు. దీంతో అధికారులకు ఏంచేయాలో తోచక ఇతర కాలనీలలో భవనం కోసం వెతుకుతున్నారు. ఆరు నెలలుగా టోలిచౌకి పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేద్దామనుకుంటున్న పోలీస్ అధికారులకు ప్రజల నుంచి మాత్రం సహకారమం దడం లేదు. ప్రజల శాంతిభద్రతల కోసమే పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తుండగా ప్రజలే కమ్యూనిటీ హాల్‌ను ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. టోలిచౌకి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఉన్న కాలనీలలో ఎక్కడో ఓ చోట స్టేషన్ కోసం భవనం ఒకటి రెండు రోజులలో సమకూర్చడానికి ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

కుల గణనతో చారిత్రాత్మక ముందడుగు

కేంద్రం కుల గణన నిర్ణయంపై రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌ను కలిసి అభినందనలు తెలిపిన పెరిక సురేశ్

కాచిగూడ, మే 1: దేశ వ్యాప్త కుల గణనతో సామాజిక న్యాయం దిశగా మోదీ ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసిందని ఓబీసీ మోర్చా జాతీయ సోషల్ మీడియా సభ్యుడు పెరిక సురేశ్ అన్నారు. కులగణన విషయంలో మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ ను కలిసి అభినందించి, సన్మానించారు. ఈ సందర్భంగా పెరిక సురేశ్ మాట్లాడుతూ.. 1931 సంవత్సరం తరువాత కుల గణన జరగని నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో దేశంలోని వెనుకబడిన వర్గాలు ఆర్థిక, సామాజిక, విద్యా స్థితిగతులను మెరుగుపరుచుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

కేంద్ర నిర్ణయంతో అన్ని వర్గాల అభివృద్ధి..

కాచిగూడ, మే 1: కేంద్ర ప్రభుత్వం కుల గణన నిర్ణయంతో దేశంలోని బీసీ వర్గాల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని తెలంగాణ ఓబీసీ ఉద్యోగుల అధ్యక్షుడు వి. దానకర్ణ చారి అన్నారు. గురువారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఇతర బీసీ సంఘాల పోరాటాలతో కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి కులగనన నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగననతో పాటు ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ హయాంలోనే కార్మికులకు మేలు

మే డే సందర్భంగా రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, మే 1: ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని గురువారం అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. బీఆర్‌టీయూ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబన్‌కార్ రాంకిషన్ ఆధ్వర్యంలో బాగ్‌అంబర్‌పేట డివిజన్‌రెడ్ బిల్డింగ్ చౌరస్తాలో మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో కార్మికులకు ఎంతో మేలు జరిగిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల కోసం అనేక పథకాలను తీసుకువచ్చి అమలు చేసిందని చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వ్యతిరేకి అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ నాయకులు యాదవరెడ్డి, నరేందర్, కరుణాకర్, నగేశ్, జి.భూపతి, సోమ్లూ, శ్రీశైలం, జి.యాదగిరి, అంజయ్య, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు శ్రీరాములు ముదిరాజ్, అఫ్రోజ్‌పటేల్, పులిజాల గెల్వయ్య, టి.రమేశ్, జె.బాల్‌రాజు, మిర్యాల శ్రీను, వెంకటరమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

కాచిగూడ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద, మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన 11 ముస్లింలకు షాదీ ముబారక్ చెక్కులను గురువారం హిమాయత్ నగర్ మండల కార్యాలయంలో కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్, హిమాయత్ నగర్ తాసీల్దార్ సంధ్యారాణితో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పోరుగు రాష్ట్రాల కంటే కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో రమేశ్‌యాదవ్, హిమాయత్ నగర్ ఆర్ఐ మధు, రఘు, భీమ్ రాజ్, రవియాదవ్ పాల్గొన్నారు.

షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

లక్ష్మీనారాయణకు శ్రమశక్తి అవార్డు

రవీంద్రభారతిలో గుండ్ర పల్లి లక్ష్మీనారాయణకు శ్రమశక్తి అవార్డును అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

అబిడ్స్ మే 1: వాటర్‌వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ గుండ్రపల్లి లక్ష్మీనారాయణకు శ్రమశక్తి అవార్డు లభించింది. ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఈ అవార్డును ప్రకటించగా రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డును లక్ష్మీనారాయణ అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. తనకు ఈ అవార్డు లభించడం సంతోషంగా ఉందన్నారు. కార్మికుల సంక్షేమానికి తాను పాటుపడుతూ వస్తున్నట్లు తెలిపారు. తన సేవలను గుర్తించి అవార్డు అందజేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

ఆర్టీసీ ఉద్యోగులకు చట్టాలపై అవగాహన అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి జావీద్‌పాషా

కాచిగూడ, మే 1: ఆర్టీసీ ఉద్యోగులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి జావీద్‌పాషా అన్నారు. మేడే సందర్భంగా గురువారం కాచిగూడ ఆర్టీసీ డిపోలో చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఉద్యోగులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా సివిల్‌జడ్జ్‌జావీద్ పాషా హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు చట్టాలను తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ వాసవి, సీఐ శ్రీనివాస్, అయోధ్యరాములు, డ్రైవర్స్ కండక్టర్స్ మెకానిక్స్ పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ హరినారాయణ

చార్మినార్, మే 1: గౌలిపుర లలితబాగ్‌రోడ్డు లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల – శాలిబండలో గురువారం వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రధానోపాధ్యాయులు హరినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే 1 నుంచి మే 15 తేదీ వరకు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు డ్రాయింగ్, ఆర్ట్స్, మ్యూజిక్, ఆటలు, పాటలలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, సమగ్ర శిక్ష, పీఎం పథకాల్లో భాగంగా ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. శాలిబండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాల శాలిబండ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుల్తాన్ షాహితోపాటు పాతనగర విద్యార్థులు ఈ ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుడు ఎస్.అనురుద రావు, రాష్ట్ర తెలుగు స్టేట్ రిసోర్స్ పర్సన్, స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్.ఎస్.విజయ భాస్కర్, ఉపాధ్యాయులు రవి కాంత్, ఫిజికల్ డైరెక్టర్ నవనీత తదితరులు పాల్గొన్నారు.

మాతృ భాషలోనే విద్యా బోధన కొనసాగాలి

పాశం యాదగిరికి సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరిస్తున్న సీహెచ్ విద్యాసాగర్ రావు

తెలుగు యూనివర్సిటీ, మార్చి 1: మాతృభాషలో విద్యాబోధన కొనసాగడం ద్వారా సమాజానికి ఉత్తమ పౌరులను అందించిన వారమవుతామని మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు. అబిడ్స్ బొగ్గుకుంటలో గల తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు డాక్టర్ ఎం. శ్రీధర్‌రెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన ధర్మ నిధి సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు పాత్రికేయుడు పాశం యాదగిరికి గురువారం ప్రదానం చేసి సత్కరించారు. పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డితో కలిసి విద్యాసాగర్‌రావు యాదగిరికి రూ.25 వేల నగదు జ్ఞాపిక, శాలువా అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గిరిజనుల స్థితిగతులు దయనీయంగా ఉన్నాయని వారికి చెందిన భూములు అన్యాక్రాంతమై పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు ప్రభుత్వాలు తగిన న్యాయం చేయడంలో చర్యలు తీసుకోవడం లేదన్నారు. పరిషత్ అధ్యక్షులు ఆచార్యులు ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ.. 82 సంవత్సరాలుగా తెలుగు భాష సేవలో పరిషత్తు తన వంతు పాత్ర నిర్వహిస్తున్నదని అన్నారు. పాశం యాదగిరి పర్యావరణ న్యాయం అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో పురస్కారాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ జి. విజయలక్ష్మి పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య పాల్గొన్నారు.

ఆరోగ్య బీమా కార్డులను వెంటనే అందజేయాలి

జీహెచ్ఎంసీ నూతన కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సహకార మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్

అబిడ్స్, మే 1: జీహెచ్ఎంసీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్వీ కర్ణన్‌ను మున్సిపల్ సహకార మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ ఇతర నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ కార్యాలయంలో ఆదిల్ షరీఫ్, జనరల్ సెక్రటరీ ఏవీఎస్ గాంధీ, మహిళా కమిటీ చైర్‌పర్సన్ ఎల్ మెర్సీ, శేరిలింగంపల్లి జోనల్ ప్రెసిడెంట్ వై యాదగిరి, సికింద్రాబాద్ జోన్ జోనల్ ప్రెసిడెంట్ కోడారి రాజు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ.. బీమా కంపెనీకి కార్మికుల ప్రీమియం మొత్తాన్ని వెంటనే చెల్లించాలని, జీహెచ్ ఎంసీ ఉద్యోగులకు ఆరోగ్య బీమా. కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. పాలసీ కవరేజీని రూ. 15 లక్షలకు పెంచాలని కోరారు. ఉద్యోగులు, క్లాస్ 4, పీహెచ్ వర్కర్లు రికార్డ్ అసిస్టెంట్లు, శానిటరీ జవాన్లు, హెడ్ శానిటరీ జవాన్లు, రికార్డ్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు అన్ని వర్గాల పదోన్నతులను వెంటనే వేగవంతం చేయాలని ఆయన కోరారు.

నాంపల్లి కోర్టులో ఉచిత అంబలి పంపిణీ ప్రారంభం

అంబలి పంపిణీని ప్రారంభిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడులు రవికిశోర్, ప్రధాన కార్యదర్శి ఎన్వీ రమణగౌడ్

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మే 1 : నిరంతరంగా 10వ సంవత్సరం నాంపల్లి కోర్టులో గురువారం న్యాయవాదులకు అంబలి పంపిణీ కార్యక్రమాన్నిప్రారంభించారు. జ్యోతిబా పూలే కమిటీ ఆధ్వర్యంలో గురువారం నుంచి నెలరోజులపాటు మధ్యాహ్నం సమయంలో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తొలిరోజు ప్రారంభ కార్యక్రమానికి నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవికిశోర్, ప్రధాన కార్యదర్శి ఎన్వీ రమణగౌడ్ అతిథులుగా హాజరై అంబలి పంపిణీని ప్రారంభించారు. పూలే కమిటీ అధ్యక్షుడు చింతల క్రిష్ణ, ఉపాధ్యక్షుడు కరికె మల్లేశ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాల్ని అందించారు. 10 సంవత్సరాల పాటు ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం అభినందనీయమని అధ్యక్షుడు రవికిశోర్ అన్నారు. మండుటెండల్లో న్యాయవాదులు సేదతీర్చేందుకు అంబలి పంపిణీ అద్భుత కార్యక్రమమని ప్రధాన కార్యదర్శి ఎన్వీ.రమణగౌడ్ కొనియాడారు. అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని అంబలి సేవించారు.

4న ఉచిత వైద్యశిబిరం

కాచిగూడ, మే 1: పేదల సౌకర్యార్థం ఏబీఎస్ మల్టీ స్పెషాలిటీ దావఖాన ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఏబీఎస్ దావఖాన మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జైపాల్ పాల్‌రెడ్డి తెలిపారు. గురువారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. చిక్కడపల్లి ప్రధాన రోడ్డులోని మెట్రో 1135 పిల్లర్ సమీపంలోని ఏబీఎస్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఈ వైద్య శిబిరంలో ఈసీజీ, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 7416664505 సంప్రదించవచ్చు.

పదిలో మెరిసిన బధిరులు

నేహాసెహరాజ్

ఆశ్రఫ్

చార్మినార్ మే 1: దివ్యంగులమైనా తాము ఎందులోనూ తీసిపోమని నిరూపించారు. ఇటీవల విడుదలైన పది ఫలితాల్లో మెరిసి ఇతరులకు ఆదర్శనంగా నిలిచారు. పాతబస్తీ లోని ఆశ్రయ్ ఆకృతి లో బధిర శిక్షణ పొందుతున్న పలువురు విద్యార్థులు పది పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించారు. ఆశ్రయ్ ఆకృతి ప్రత్యేక పాఠశాల నుంచి 19 మంది బధిరులు పరీక్షలలో హాజరయ్యారని సెంటర్ ఇన్‌చార్జి ఇలియాస్ తెలిపారు. నేహా సెహరాజ్ 88శాతం మార్కులు సాధించారని తెలిపారు. 87% హోహాద్ ఆశ్రఫ్ 87% ఫిర్ దౌస్ అక్బర్ లు 86% మార్కులు సాధించి మొదటి మూడుస్థానాలలో నించారని తెలిపారు.. మిగలీ 16 మంది 85% నుండి 78% తో ఉత్తీర్ణుల య్యారని తెలిపారు.

మే డే సందర్భంగా హైదరాబాద్ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ సుబ్బారావు ఆధ్వర్యంలో మెహిదీపట్నంలో కార్మిక జెండా ఎగరవేశారు. చైర్మన్ టీ జీవన్‌సింగ్ , వెంకటేశ్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్ దాసరి కాశయ్య పాల్గొన్నారు. – మెహిదీపట్నం

ఘనంగా మేడే వేడుకలు

పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ఆకుల శ్రీనివాస్

చార్మినార్, మే 1: అసంఘటిత రంగంలోని కార్మికులకు ఎనిమిది గంటలు పనిని అమలు చేయాలని. చంద్రాయణ గుట్ట బీఆర్ఎస్ నాయకుడు ఆకుల శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పుగూడ డివిజన్‌లో అయన మే డే వేడుకలను వివిధ వర్గాల కార్మికులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అవలంబిస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లింగ వివక్ష లేకుండా చూడాలని అభిప్రాయపడ్డారు. గుర్తింపు పొందిన భవన నిర్మాణ రంగ కార్మికులకు అడ్డాల మీద స్థలం కేటాయించి షెడ్లు మంచి నీరు మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని కల్పించాలని తెలిపారు. రోజుకు కనీసం రూ.600 వేతనం ఇవ్వాలని, అసంఘటిత రంగంలో కార్మికులకు నెలకు రూ. 28 వేల వేతనం అందించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జీహెచ్ఎంసీ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్‌యాదవ్ అనంత స్వామి, రామస్వామి, యాదగోపాల్, బీసీ నాయకులు ముదిరాజ్ శంకర్, గడుసు సాయిలు, సాప కృష్ణ, సతీష్ నేత, మహిళ నాయకులు అలివేలు, ఎల్లమ్మ, బీఆర్‌టీయూ నాయకులు

జియాగూడ మేకలమండిలో మేడే వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్‌కు మిఠాయిలు తినిపిస్తున్న కార్మిక సంఘం నాయకులు

జియాగూడ మేకలమండి మార్కెట్‌లో

జియాగూడ : అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకోని జియాగూడ మేకలమండి కబేళాలో బీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకుడు వి.దిలీప్‌కుమార్ నేతృత్వంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్ హాజరై జెండాను ఎగురవేసి కబేళా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు నరహరిచారి, ప్రధాన కార్యదర్శి సి. బాబు, కబేళా కార్మికులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

అంబర్ పేట మున్సిపల్ దవాఖానలో వైద్య సేవలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

గోల్నాక, మే 1:వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ సూచించారు. గురువారం డివిజన్ లోని మున్సిపల్ దవాఖానను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో డెలివరీ పేషెంట్స్ కి అందుతున్నటువంటి వైద్య సేవలతో పాటు డయాలసిస్ బాధితులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దాక్షాయిని, బీఆర్ఎస్ నాయకులు రంగ సతీశ్‌గౌడ్, మహేశ్ ముదిరాజ్, తిరుపతి, యూసుఫ్ బాబా, సూరజ్ ముదిరాజ్, సంతోష్ చారి పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

చిక్కడపల్లి, మే 1: ఓ వ్యక్తి అదృష్టమైన సంఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరణ ప్రకారం పశ్చిమ బెంగాల్ కి చెందిన ఈ.మాణిక్ రాయ్ (50) ఆజామాబాద్ దాదుస్ స్వీట్ హౌస్ గోడౌన్ గత కొన్ని రోజుల నుంచి పనిచేస్తున్నాడు. బీడీ తెచ్చుకోవడానికి వెళ్లిన మాణిక్ రాయ్ తిరిగి రాలేడు. అతని బంధువైన మాలిక్ ఇచ్చిన ఫిర్యాదు మీదకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ సమాచార అందించాలని ఆయన కోరారు.

కాచిగూడ స్పెషల్ రైల్లో దొంగతనం..

కాచిగూడ, మే 1: కాచిగూడ స్పెషల్ రైల్లో దొంగతనం జరిగింది. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప వివరాల ప్రకారం.. హిమాయత్ నగర్ ప్రాంతానికి చెందిన అశోక్ కుమార్(71) కాచిగూడ స్పెషల్ రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్య కామారెడ్డి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు అతని బ్యాగును దొంగిలించారు. అందులో ఖరీదైన సెల్ ఫోన్, ఏటీఎం కార్డ్స్, హెల్త్ కార్డు తో పాటు రూ.1200, రూ.11 200 విలువగల వెండికాయిన్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

ఎంపీఈడీ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంపీఈడీ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, మూడు, నాలుగో సెమిస్టర్ల బ్యాక్ లాగ్ పరీక్షలను ఈ నెల 6వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

హోటల్ మేనేజ్‌మెంట్ డిగ్రీ రీవాల్యుయేషన్‌ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ డిగ్రీ (బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ) కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల సెమిస్టర్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac.inలో చూసుకోవాలని సూచించారు.

డిగ్రీ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ గడువును పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ అన్ని కోర్సుల రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈ నెల 8వ తేదీలోపు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 14వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE PRL. FAMILY COURT JUDGE, AT : HYDERABAD
O.P.NO. 1698 OF 2024
BETWEEN:
NAKKA BHAVANI ...PETITIONER
AND
NAKKA RAJU ...RESPONDENT
NAKKA RAJU, S/o. Nakka Prabhakar, Aged about 35 years, Occ: Private Employee, R/o. H.No. 8-1-874/14, Ikyamathya Nagar, Near Indragandhi Community Hall, Shaikpet, Golconda, Hyderabad-500 008.
PUBLIC NOTICE
The Petitioner filed the above O.P. seeking to grant decree of divorce by dissolving the marriage between the Petitioner and Respondent solemnized on 12.03.2014 held at Deccan Park, Seven Toombs, Towli Chowki, Hyderabad. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above OP and the matter is posted to 16.05.2025 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
(BY ORDER OF THE COURT)
Sd/- MONIKA, A.SATYAVATHI, G.SARITHA, Advocates
Navodaya Colony, Gudimalkapur, Hyderabad.

బహిరంగ ప్రకటన
సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ మహ్మద్ షాదాబ్ అన్వర్ తండ్రి శ్రీ మహ్మద్ సమీర్ ఉయ్ హక్, నివాసం: ఇం.నెం.17-1-75/2, 3వ అంతస్తు, డోర్ నెం.302, ఇది బజార్, సైదాబాద్, హైదరాబాద్ వారు అబిడ్స్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం వద్ద గల 161 చ.గజాలు భూమి అవిభాజ్య వాటాతో సహా (కామన్ ఏరియాలు కలిపి), 4890 చ.అ. వి